ఏతద్విషయాః

—— :o: ——

సం.	విషయాః.	పుట.
౧	ఆశౌచస్వరూపమ్	
౨	ఆశౌచపరిమాణమ్	
౩	రజస్వలాశౌచమ్	౨
౪	ఆశౌచాదినిర్ణయః	౩
౫	జాతాశౌచపరిమాణమ్	
౬	అత్రిద్వాత్రిసహోత్పన్ననిర్ణయః	
౭	స్రావాశౌచనిర్ణయః	౪
౮	సూతకేవిశేషనియమః	„
౯	అస్థిపాతాశౌచనిర్ణయః	౫
౧౦	గ్రామాంతర ప్రసవే విశేషః	„
౧౧	అశుచిసంసర్గనిర్ణయః	౬
౧౨	వాక్ఛేదనమ్	౭
౧౩	సమానోదకసగోత్రాశౌచనిర్ణయః	
౧౪	సూతికాయాః పంచాదిదినే స్పృష్టికాలనిర్ణయః	౮
౧౫	పితృగృహే పుత్రప్రసవే పితాదీనామాశౌచనిర్ణయః	
౧౬	వాక్ఛేదాత్పూర్వం శిశుమరణాశౌచనిర్ణయః	„
౧౭	ద్రావిడాచారః	౯
౧౮	వాక్ఛేదాత్పూర్వం శిశుమరణేచాశౌచనిర్ణయః	
౧౯	ద్రావిడాచారః	౧౦
౨౦	అతిక్రాంతాశౌచమ్	౧౧
౨౧	దశాహోపరి శిశుత్రిమరణే	౧౧
౨౨	అనుపనీతమృతాశౌచమ్	౧౨
౨౩	కన్యామరణాశౌచమ్	„
౨౪	ఉపనీతమృతాశౌచమ్	౧౩
౨౫	పుత్రీమరణాశౌచమ్	„
౨౬	మాతాపితృమృతాశౌచమ్	౧౪
౨౭	సహోదరమృతాశౌచమ్	„
౨౮	మాతామహాదిమృతాశౌచమ్	౧౫
౨౯	శ్వశ్రూశ్వశురమృతాశౌచమ్	„
౩౦	స్యాలాదిమరణాశౌచమ్	„
౩౧	భగినీమృతాశౌచమ్	౧౬
౩౨	పితృష్వసృమాతృష్వసృమృతాశౌచమ్	„
౩౩	ఆత్మబంధ్వాదిమృతాశౌచమ్	౧౭
౩౪	పితృవ్యపుత్రదౌహిత్రమాతులాది మృతాశౌచమ్	„
౩౫	సాపత్న్య పుత్రాది మృతాశౌచమ్	
౩౬	అసపిండ మృతాశౌచమ్	౧౮
౩౭	ఆచార్యమృతాశౌచమ్	„
౩౮	సహాధ్యాయిమృతాశౌచమ్	౧౯
౩౯	అతిక్రాంతాశౌచవినిర్ణయః	„
౪౦	ప్రవాసాశౌచ విషయః	
౪౧	పక్షిణ్యాశౌచమ్	౨౦
౪౨	ఏకరాత్రాశౌచమ్	౨౧
౪౩	మాతాపితృమృతాశౌచమ్	„
౪౪	పుత్రికాభగిన్యాశౌచమ్	„
౪౫	ప్రసవరోగిమలస్వరూపమ్	„
౪౬	పుత్రమృతాశౌచమ్	౨౨
౪౭	సాపత్న్యభ్రాతృమరణే	„
౪౮	మాతామహమరణే	౨౩
౪౯	అనేకాశౌచసన్నిపాతాశౌచమ్	
౫౦	ఏకకాలేజాతమృతాశౌచమ్	౨౪
౫౧	పూర్వాశౌచాంతే పునరాశౌచమ్.	
౫౨	మాతాపిత్రోః పుత్రజననాశౌచమ్	౨౫
౫౩	పితృమరణానంతరే మాతృమరణమ్	
౫౪	దేశాంతర మరణమ్	౨౬
౫౫	ఆత్మ బంధువుల వివరము.	
౫౬	పితృబంధువులు	౨౭

విషయము.	పుట.	సం.	విషయము.	పుట.
మాతృబంధువులు	,,		[illegible]	
అగ్నాంతర[illegible]	,,	౬౦	[illegible]	
పుత్రహీన [illegible]	,,		[illegible]	౩౦
పుత్రహీన స్త్రీదాయా[illegible]		౬౩	[illegible]	,,
కాలనిర్ణయము	[illegible]	౬౪	[illegible]	
అహితాగ్ని [illegible]	,,	౫	[illegible]	

శుద్ధపత్రిక.

[illegible]

[illegible]



ఆశౌచనిర్ణయదర్పణమ్.

శ్లో॥ కర్మ స్వనధికారిత్వ మస్పృశ్యత్వంచ దేహినాం ।
యతః పాపా త్ప్రభవతి తదాశౌచ మితీర్యతే ॥

ఆధునికః—యద్వా-విహితకర్మానధికారిపరో ఽదృష్టవిశేషః అశౌచ
మితి వ్యవస్థాపితవన్తో నిబంధకారాః॥

తా॥ మనుష్యులకు వేదచోదితకర్మములు నాచరింపనర్హత లేకుండుటయు, మనుష్యులను ముట్టఁగూడకుండుటయు, ఏపాపములవలనఁ గలుగునో యదియే యాశౌచమనఁబడును.

ఆశౌచప్రమాణమ్

శ్లో॥ జాతౌ విప్రో దశాహేన ద్వాదశాహేన భూమిపః ।
వైశ్యః పంచదశాహేన శూద్రో మాసేన శుద్ధ్యతి ॥

కించ-పరాశరః—

శ్లో॥ బ్రాహ్మణక్షత్రియవిట్ఛూద్ర వర్ణానాం పూర్ణసూతకమ్ ।
దశాహం ద్వాదశాహంచ పక్షమాసౌ యథాక్రమాత్ ॥

తా॥ బ్రాహ్మణులకుఁ బదిదినములు, క్షత్రియులకు పండ్రెండుదినములు, వైశ్యులకు పదునైదు దినములు, శూద్రులకు ముప్పది దినములును పూర్ణాశౌచము.

యాజ్ఞవల్క్యస్మృతిలో—

శ్లో॥ త్రింశద్దినాని శూద్రస్య తదర్ధం న్యాయవర్తినః॥

అటుగా పంచయజ్ఞాదికర్మలు చేయుచున్న శూద్రులకు ఐదుదినములు పూర్ణాశౌచమని యభిప్రాయము.

రజస్వలాశౌచమ్

శ్లో॥ ప్రథమేఽహని చండాలీ ద్వితీయే పతితా స్మృతా ।
తృతీయే రజకీ ప్రోక్తా చతుర్థే శూద్రికా భవేత్ ।
పంచమేఽహని శుద్ధా స్యా ద్దైవ్యే పిత్ర్యే చ కర్మసు ।
చతుర్థేఽహని భర్తుస్స్యా చ్ఛుద్ధా సంభోగకర్మణి ।

తా॥ రజస్వలయైన స్త్రీ మొదటి దినమందు చండాలి, రెండవదినమందు పతితురాలని మూడవదినమందు చాకలిదానితో సమానం అని నాలుగవదినమందు శూద్రస్త్రీతో సమానురాలని చెప్పబడినది. ఐదవదినమందు దైవపిత్రుకార్యముల విషయమై పరిశుద్ధురాలగును. నాలుగవదినమందైన సంభోగకర్మకు శుచిస్నాతురాలని తాత్పర్యము.

శ్లో॥ రజస్వలా యది స్నాతా పునరేవ రజస్వలా । అష్టాదశదినా దర్వా గశుచిత్వం న విద్యతే ॥

తా॥ రజస్వలయైన స్త్రీ స్నానముచే శుచియై తిరిగి పదునెనిమిది దినముల లోపుగా రజస్వల యగుచో దానికి స్నానముచే పవిత్రయగును; కాని యపవిత్రురాలు గాదని తాత్పర్యము.

కించ:— నిర్ణయసింధుభావశ్లోకేకృతః॥

శ్లో॥ రజోదర్శన మారభ్య త్ర్యహ మాశౌచ మీరితమ్ ।
ఆసప్తదశ పర్యంతం స్నానమష్టాదశే త్ర్యహః॥
ఊనవింశే ద్వ్యహం స్త్రీణా ముపరిష్టాత్త్ర్యహం స్మృతం ।
రజస్వలా చతుర్థేఽహ్ని స్నానాచ్ఛుద్ధి మవాప్నుయాత్ ॥

తా॥ స్త్రీకి రజోదర్శనమైన దినము మొదలుకొని ఆశౌచము ౩ దినములు, రజోదర్శనమైనదినము మొదలుకొని ౧౭ దినములలోపున తిరిగి రజోదర్శన మయ్యె

లేని స్నానము; పదునెనిమిదవ దినమున రజోదర్శన మయ్యెనేని ౧ దినము; ౧౯-వ దినమున రజోదర్శన మయ్యెనేని ౨ దినములు; అటుపైని రజోదర్శన మయ్యెనేని మూఁడుదినములు. ఇది ఆంధ్రాచారము.

అయినను రజోదర్శన మైనదినము మొదలు ఆశౌచము మూఁడుదినములు; రజోదర్శన మైనది మొదలుకొని పంద్రెండవ దినములోఁ దిరిగి రజోదర్శన మయ్యెనేని స్నానముచే శుద్ధియగును; పదునెనిమిది దినములకు పైన ఆశౌచము మూఁడు దినములు. ఇది ద్రావిడాచారము.

ఆశౌచదినన్నిర్ణయః

కాశ్యపః-శ్లో॥ రాత్రిం భాగత్రయం కృత్వా ద్వౌభాగౌ పూర్వవాసరే।
ఉత్తరార్థం పరదినే మృతౌ తు మృతసూతకే॥

తా॥ రాత్రియందు రజోదర్శనము, జాతము, మృతము సంభవించినయెడల ఆ రాత్రికాలము మూఁడువంతులు చేసి మొదటి రెండు వంతుల కాలములోను రజోదర్శనాదులు సంభవించినయెడల పూర్వదినము, మూఁడవవంతులో సంభవించినయెడల పరదినము గ్రాహ్యము.

జాతాశౌచప్రకరణమ్.

ధర్మప్రవృత్తౌ-శ్లో॥ జాతకం మృతకం చేతి ద్వివిధం సూతకం స్మృతం।
స్రావః పాతః ప్రసూతిశ్చ త్రివిధం జాతకం స్మృతం॥

తా॥ జాతమనియు, మృతమనియు, ఆశౌచము రెండువిధములు; అందు జాతాశౌచము స్రావమనియు, పాతమనియు, ప్రసవమనియు, మూఁడువిధములు.

అత్ర తావత్ స్రావపాతప్రసవనిర్ణయః

పరాశరః-శ్లో॥ ఆ చతుర్థాద్భవేత్ స్రావః పాతః పంచమషష్ఠయోః।
అత ఊర్ధ్వం ప్రసూతిః స్యాద్దశాహం సూతకం భవేత్॥

తా॥ గర్భధారణమైనది మొదలుకొని నాలుగు మాసములలోఁగా గర్భము జారెనేని అది స్రావమనియు, ఐదారవ మాసములయందు గర్భస్థపిండము పడిపోయినచో (చెడిపోయినచో) అది పాతమనియు, ఏడవమాసము మొదలుకొని ప్రసూతి

కంటెను ప్రసవమునిమిత్తము ప్రసవమందు దగ్గిర బదిదినము లాశౌచమనియు కొందఱు కలరు.

స్రావాశౌచనిర్ణయః

హారీతః— శ్లో॥ త్రిషు మాసేషు గర్భస్య స్రావే మాతు స్త్రిరాత్రకం।
చతుర్థేతు చతూరాత్రం మునిభి స్సముదీరితమ్॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణస్త్రీకి మూడుదినములును, నాలుగవమాస గర్భస్రావమందు నాలుగువర్ణ స్త్రీలకును నాలుగుదినము లాశౌచము.

అత్ర విశేషః

మరీచిః— శ్లో॥ గర్భస్రావే యథా మాస మచిరేతూత్తమే త్ర్యహం।
రాజన్యేతు చతూరాత్రం వైశ్యే పంచాహ మేవచ।
అష్టాహేనతు శూద్రస్య శుద్ధి రేషా ప్రకీర్తితా॥

తా॥ మూడవమాస గర్భస్రావమందు బ్రాహ్మణాది చతుర్వర్ణ స్త్రీలకును క్రమముగా ౩-౪ ౫-౮ దినములును, నాలుగవమాస గర్భస్రావమందు చతుర్వర్ణ స్త్రీలకు ౪ దినము లాశౌచము.

పిత్రాదివిషయేనియమః

శ్లో॥ స్రావే నైవ పితు స్స్నానం సపిండానాం నవిద్యత ఇతి॥

తా॥ మూడవమాసగర్భస్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును స్నానముచే శుద్ధియనియు, జ్ఞాతులకు స్నానము నిమిత్తము లేదని యభిప్రాయము.

వృద్ధవిష్ణుః— శ్లో॥ త్రిరాత్రం స్రావ మాశౌచం మాతు రేవ విధీయతే।
పిత్రాదీనాం సపిండానాం సద్య శ్శుద్ధి ర్జలాప్లుతానితి॥

తా॥ నాల్గవమాసమందలి వృద్ధస్రావమందు తండ్రికిని సోదరభ్రాతలకును జ్ఞాతులకును స్నానముచే శుద్ధి యగును.

చతుర్థమాసే ఉపత్యక్తస్రావే జనస్యవిశేష మాహ.

వృద్ధవశిష్ఠః—

సూ॥ గర్భస్రావే మాసతుల్యా రాత్రయ స్త్రీణాం స్నానమాత్ర
మేవ పురుష స్యాపత్యక్తస్రావే త్రిరాత్ర మితి.

తా॥ నాల్గవమాసమందలి యించుక కలిగిన స్రావమందు తండ్రికి మూడు దినము లాశౌచము.

అథ పాతాశౌచనిర్ణయః

మరీచిః— శ్లో॥ పాతే మాతు ర్యథామాసం పిత్రాదీనాం దినత్రయం।
ప్రాచీనపదశీత్యా మపి.

శ్లో॥ పంచమే పంచమష్ఠే తు షడ్దినం పాతసూతకం।
మాతుస్థ మశౌచం స్యాత్పితుశ్చ త్రిదినం సమమితి॥

తా॥ ఐదవమాసపాత మందైన దినములును, ఆరవమాస పాతమందు ఆరు దినములును, తల్లి కాశౌచము; తండ్రికిని జ్ఞాతులకును మూడు దినములు పాతాశౌచ మనియు మరీచిచే చెప్పబడినది. మరియు ప్రాచీనపద్ధతియందు గూడ చెప్ప బడియున్నది. ఈపాతాశౌచము నాలుగువర్ణములకు సమానమే గాని భేదములేదని విశేషము చెప్పబడినది.

గ్రామాంతరగర్భపాతే విశేషః

శ్లో॥ అదంతజాతే తనయే శిశౌ గర్భచ్యుతే తథా।
సపిండానాంతు సర్వేషా మహోరాత్ర మశౌచకమితి॥

వ్యా:- అదంతజాతేమృతే జ్ఞాతీనా మహోరాత్రవిధానం దహనే
వేదితవ్యం.

తా॥ పైని చెప్పబడినగర్భపాతము గ్రామాంతరమందు జరిగెను పిత్రాదులకును జ్ఞాతులకును నొకదినమాశౌచమువిధానము.

చతుర్వింశతిమతే

శ్లో॥ అధస్త్రి స్నవమా న్మాసా చ్ఛుద్ధిస్స్యా త్త్రిదినవేకథం।
మృతే ఽవతి వా తస్మి న్న హానిర్మాసవంఖ్యయేతి॥

తా॥ ఏడవనెలయిదుమాసములలోపల ప్రసవమైనచో దంపతులకు జ్ఞాతులకును మాససంఖ్యచేఁ గ్రమముగ [illegible] దినము లాశౌచము, మూతికాస్త్రీకి [illegible] దినము లాశౌచము చతుర్వింశతిమతమందుఁ జెప్పఁబడినది. ఏడవనెలయందు చెటు లాశౌచ [illegible] యటు లాచరింపవలెను.

అశౌచసపిండాది నిర్ణయః

వ్యాఘ్రపాదః :—

శ్లో॥ సపిండతాతు పురుషే సప్తమే వినివర్తతే। సమానోదకభావ
స్తుసనివర్తేతా చతుర్దశాత్। జన్మనామ్నో స్స్మృతే రేకే
తత్పరం గోత్రముచ్యత ఇతి॥

వ్యా. ఏకస్మిన్ గోత్రే కూటస్థ ప్రభృతిగణితాః పుత్త్రపౌత్త్రాదయ
స్సప్తపురుషాః। పరిస్పరం సపిండాః। అష్టమప్రభృతి చతుర్దశ
పర్యంతా స్సమానోదకాః। తతః పర మేకవింశతిపర్యంతా స్స
గోత్రాః। పంచదశా త్ప్రాగపి జన్మనామ్నో రుభయో రన్య
న్యతరస్య విస్మృతౌ సగోత్రా ఏవ। అస్మత్కుల ప్రభవోఽయ
మితి స్మరణాభావో జన్మవిస్మృతిః। దేవదత్త వంశ్యోఽయ
మితి స్మరణాభావో నామవిస్మృతిః॥

తా॥ కూటస్థుఁడు మొదలుకొని యేడవపురుషునిపర్యంతము సపిండులనియు, ఎనిమిదవపురుషుఁడు మొదలుకొని పదునాలుగవపురుషునిపర్యంతము సమానోదకుల నియు, పదిహేనవపురుషుఁడు మొదలుకొని యిరువదియొకపురుషునిపర్యంతము స గోత్రులనియు, తెలుసుకొనవలెను. సమానోదకుఁడని తెలియనప్పుడు సగోత్రుఁడనిగాఁ దెలియవలెను.

నాభిచ్ఛేదనమ్.

అత్రాహ–జైమినిః :—

శ్లో॥ యావన్నచ్ఛిద్యతేనాళం తావన్నాప్నోతిసూతకమ్ ।
ఛిన్నేనాళే తతః పశ్చాత్సూతకంతు విధీయత ఇతి॥

వ్యా:-నాభిచ్ఛేదా త్పూర్వం జాతకర్మకరణాయ తత్సాహ
య్యకరణాయచ మాతాపిత్రోర్భ్రాత్రాదీనాం స్నానాంగ తత్స
మాప్తిపర్యంతం సూతకం నాస్తీత్యర్థః.

తా॥ పుత్రోత్పత్తియైనప్పుడు జాతకర్మచేయునప్పుడు నాభిచ్ఛేదముచేయుటకు పూర్వము తల్లిదండ్రులకును భ్రాతలకును జాతకర్మసమాప్తిపర్యంతము జాతాశౌచము లేదని గ్రాహ్యము.

సమానోదకసగోత్రాశౌచనిర్ణయః

జాబాలిః–

సగోత్రోదకానాంతు త్రిరాత్రాచ్ఛుద్ధిః స్మృత ఇతి.

తా॥ జాతాశౌచమందు సమానోదకులు మూఁడుదినములు గడచినప్పుడు పరిశుద్ధులగుదురని భావము.

ప్రాచీనగ్రంథే—

సగోత్రవిషయే జననాశౌచవ్యవస్థాయాస్తేషాం కిమపి
నాస్తీతిద్రష్టవ్యం.

తా॥ సగోత్రులవిషయమై జాతాశౌచ మే గ్రంథమందును చెప్పఁబడనందున వారలకు స్నానమైనను నిమిత్తములేదని తెలియవలెను. మఱియును సమానోదకసగోత్రాశౌచములు పైఁజెప్పినప్రకారము వారలంగువర్గములకు సమానమే కాని భేదము లేదని తెలియవలెను.

సూతికాయాః

పచనాదికర్మస్వధికారనిర్ణయః

పైఠీనసిః- సూ॥ సూతికాం పుత్రవతీం వింశతిరాత్రేణ సర్వకర్మాణి కారయేన్మాసేన స్త్రీజననీమితి॥

తా॥ సూతికా స్త్రీ పుత్రునిఁ గనెనేని యిరువదిదినములు గడచినపిమ్మటను, పుత్రికను గనెనేని మాసముగడచినపిమ్మటను పచనాదికర్మముల కర్హురాలని తాత్పర్యము.

పితృగృహప్రసవేపిత్రాదీనామాశౌచనిర్ణయః

విష్ణురపి:-

సూ॥ సంస్కృతాసు స్త్రీషు నాశౌచం పితృపక్షే । తత్ప్రసవమరణే
పితృగృహే స్యాతాం తదైకరాత్రం త్రిరాత్రం చేతి॥

తా॥ తండ్రిగృహమందుఁ బుత్రిక ప్రసవమైనను మృతినొందినను మాతా పితృభ్రాతలకు మూఁడుదినములును పితృజ్ఞాతుల కొకదినము నాశౌచమని భావము,

నాభిచ్ఛేదాత్పూర్వం శిశుమరణాశౌచనిర్ణయః

వృద్ధమనుః—జీవ జ్జాతో యదితతో మృత స్సూతక ఏవతు ।
సూతకం సకలంమాతుః పిత్రాదీనాం దినత్రయమితి॥

స్మృత్యంతరేపి

శ్లో॥ నాభికృంతనతః పూర్వం శిశోర్నిష్క్రమణం యది ।
జాతాశౌచంతు సర్వేషాం త్రిరాత్రమితి నిశ్చయః।
సద్యశ్శుద్ధిస్తుమృతకే పిత్రాదీనాం వినిర్ణయఇతి॥

తా॥ శిశువు ప్రాణములతోఁ బుట్టి నాభిచ్ఛేదమునకుఁ బూర్వము మరణము నొందెనేనిఁ దల్లికిఁ బదిదినములును, తండ్రికిని సోదరులకును జ్ఞాతులకును మూఁడు దినములున్ను జాతాశౌచమనియు, మృతాశౌచము స్నానమాత్రముచే నివర్తించును.

అథదాౝవిదాచారము, పొత్తికోయకముందు శిశువు చనిపోయినయెడల తల్లితోఁబాటు తండ్రి మొదలగుజ్ఞాతులు పదిదినములు పురుడు పట్టుదురు.

నాభిచ్ఛేదాత్పరంశిశుమరణేచాశౌచ నిర్ణయః

ధర్మప్రవృత్తౌ-

శ్లో॥ మృతస్య ప్రసవే చైవ నాభిచ్ఛేదాత్పురం మృతే।
మాతుః పితుశ్చ సర్వేషాం పిశాచానాం జ్ఞాతీనాం స్మృతమ్॥

స్మృత్యంతరేపి-

శ్లో॥ ఛిన్ననాభే శ్శిశో ర్మృత్యౌ మృతస్య ప్రసవేఽపిచ।
పితుశ్చ గోత్రిణాంచైవ సర్వేషాం పూర్ణిసూతకమ్॥

తా॥ అల్లగర్భమువండే మరణమునొంది శిశువు పుట్టినను నాభిచ్ఛేదనమైన పిమ్మట శిశువు మరణముఁబొందకేని దలిదండ్రులకును సోదరులకును జ్ఞాతులకును పదిదినములు జాతాశౌచ మనిభావము.

బృహస్పతిః-

శ్లో॥ దశాహాభ్యంతరే బాలే ప్రమీతే తస్య బాంధవైః।
శావాశౌచం నకర్తవ్యం సూత్యాశౌచం విధీయతే॥

తా॥ దశాహములోపలఁగాశిశువు మరణము బొందకేని దానిజ్ఞాతులకు జాతాశౌచమేకాని మృతాశౌచము లేదని తాత్పర్యము.

కించ- నాభిచ్ఛేదా దూర్ధ్వం శిశుమరణె మాతాపితృభ్రాతౄణాం మృతాశౌచ మేవేత్యాహ వ్యాఘ్రః॥

శ్లో॥ జాతే మృతే సపిండానాం సద్యశ్శౌచం విధీయతే దశాహైన్ వదంపత్యో స్సోదరాణాం తథైవహి॥

తా॥ నాభిచ్ఛేదనమైనపిమ్మట దశాహమధ్య మందాశిశువుమరణము బొందకేనిజ్ఞాతులకు మృతాశౌచము స్నానముచే నివర్తించుననియు జాతాశౌచము

దశాహశేషముచే నివర్తించుననియు, దలిదండ్రులకును సోదరులకును ఆశౌచము నివర్తియగుటకుఁ స్పృతాశౌచమేగాని జాతాశౌచముగాదనియు, జన్మదినమునందే యా శిశువుమరణము నొందెనేనిఁ బంధువులకు స్పృశ్యాశౌచముగాదు, జన్మదినపానంతరము దశాహములోఁ బూర్వము మరణమునొందెనేని దశాహశేషముచేతనే శుద్ధియనియు భావము.

శ్లో॥ అంతర్దశాహే జాతస్య శిశో ర్నిష్క్రమణం యది । సూతకే
నైవ శుద్ధిస్స్యా త్త్రిరాత్రా త్పితాఽబ్రవీ దితి॥

తా॥ శాఖిచ్ఛేదనమైనపిమ్మట దశాహములోఁగా శిశువు మరణమునొందెనేనిఁ దలిదండ్రులకును సోదరభ్రాతలకును జాతాశౌచశేషముచేతనే స్పృతాశౌచము నివర్తించు ననిభావము.

ద్రావిడానాంతు.

వా॥ ద్రావిడానాంతు కన్యాజననే మాతాపితృభ్రాతౄణాం పితృ
వ్యతత్పుత్రయోః పితామహతద్భ్రాత్రో స్త్ర్యాశౌచం అన్యేషాం
కిమపి నాస్తి । పితృవ్యో భిన్నోదరశ్చే త్తస్యైవాఽశౌచం ।
తత్పుత్రస్యాశౌచం నాస్తి । మాతృకాయాః స్త్రీప్రసవే చత్వా
రింశ ద్దినా న్యాశౌచం । పుంప్రసవే మాస మాశౌచమ్॥

తా॥ ద్రావిడులకు స్త్రీసంతానము గలిగినప్పుడు తల్లి తండ్రి అన్నదమ్ములు, పినతండ్రి వారిపుత్రులు, తాత పినతాతలు వీరలకుఁ దప్ప యితరులకు జాతాశౌచములేదు; భిన్నోదరుఁడగు పినతండ్రియొక్కఁ కొడుకులకును ఆశౌచములేదు. స్త్రీప్రసవమునందు నలుబది దినములును పురుషప్రసవమందు ముప్పదిదినములును దల్లికి జాతాశౌచము.

వా॥ పితృగృహే పుత్రీప్రసూతా చే త్తన్మాతాపిత్రో స్త్రిరాత్రం
తద్భ్రాతు రేకరాత్రం । జ్ఞాతీనాం కిమపి నాస్తి॥

తా॥ తండ్రియింటఁ బ్రసవించినయెడఁ దలిదండ్రులకు మూఁడుదినములును, అన్నదమ్ములకొకదినంబును అశౌచముగలదు. జ్ఞాతులకేమియులేదు.

వా॥ దశాహమధ్యే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహాశేష పర్యంతం మృతాశౌచం। భ్రాతౄణాం జ్ఞాతాశౌచమేవ। దశమదినే శిశుమరణే మాతాపిత్రో ర్దశాహా దూర్ధ్వం ద్విరాత్రం। తస్మిన్నేవదినే అర్ధయామే శిశుమరణే త్రిరాత్రం। అన్యత్సర్వం సమానం।

తా॥ పదిదినములలోపల శిశువు మరణించినయెడల పుట్టినదినము మొదలుకొని పదిదినములవరకు తల్లిదండ్రులకు మృతాశౌచము, అన్నదమ్ములకు పురుడుమాత్రమే యుండును. పదియవనాడు శిశువు మరణించినయెడల పిదపరెండు దినములు ఆశౌచము పట్టవలయును, పదియవదినమునందు జాముప్రొద్దున్న శిశువు మరణించినయెడల మూఁడు దినము లాశౌచము; మిగిలిన దంతయును సమానము.

అతిక్రాన్తాశౌచమ్

శ్లో॥ సపిణ్డానా మతిక్రాన్తం సూత్యాశౌచం న విద్యతే।
పితా శ్రుత్వా పుత్త్రజన్మ స్నానా చ్ఛుద్ధో భవ త్యలమ్॥

తా॥ సపిండులకుఁ గడచిపోయినసూతకము మరల పట్టనక్కఱలేదు. తండ్రి పుత్త్రజన్మమును విని స్నానముచేసినతోడనే పరిశుద్ధుఁ డగును.

దశాహోపరి పుత్త్రమరణే

శ్లో॥ దశాహానంతరం పుత్త్రే మృతే పిత్రో ర్దినత్రయమ్।
భిన్నోదరాణాం భ్రాతౄణాం సోదరాణాం తథైవచ।
అవివాహితకన్యానా మేవమేవ భవేదఘమ్॥

తా॥ పదిదినములకుఁ దర్వాతఁ బుత్త్రుఁడు మృతిఁబొందినయెడఁ దల్లిదండ్రులకును సోదరులకును భిన్నోదరులకును (సవతితల్లికొడుకులు) పెండ్లికానియాఁడుపిల్లలకును మూఁడునాళ్లు మృతాశౌచ ముండును.

శ్లో॥ ఇతరేషాం సపిణ్డానాం నిర్ణయం యచ్చ తచ్ఛృణు।
సప్తమాష్టానవర్షాన్తం ద్విపక్షా ద్దినమాత్రకమ్॥

తా॥ ఇతరులైనసపిండులకు చూడాకరణపర్యంతము సద్యస్స్నానముతో నివృత్తిము. పిమ్మట రెండేండ్లవఱకు ఒక్కదిన మాశౌచ మని తాత్పర్యము.

అనుపనీత మృతాశౌచమ్.

శ్లో॥ అర్వాగుపనయా త్పిత్రో (ర్భ్రాతౄణాంచ దినత్రయం ।
అర్వాగ్దంతోద్గమా చ్చైలా త్తథోపనయనా త్ర్యహమాత్॥
సద్యోదినం త్రిరాత్రంచ సపిండానాం ప్రకీర్తితం ।
దహనేతు (త్రిరాత్రం స్యా దాశౌచ మపి గోత్రిణాం॥
అజాతదంతదహనే త్యాగే చైకాహ ముచ్యతే ।
అతిక్రాంతం త్వోపనయా దర్వాక్స్నాన స్యైవ కస్యచిత్॥

తా॥ ఉపనయనము కాకమునుపు బాలుఁడు మరణించినయెడ మాతాపితృభ్రాతలకును జ్ఞాతులకును మూఁడుదినము లాశౌచము; దంతములు రాకమునుపు శిశువు మృతిఁబొందినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. పుట్టువెండ్రుకలు తీయకముం దైనయెడ నొకదినము. ఉపనయనము కాకముందైనయెడల మూఁడుదినములును జ్ఞాతుల కాశౌచము గలదు. అనుపనీతమృతశిశువునకు దహనము చేసినపక్షమున మూఁడు దినములును, పండ్లురాకమునుపు దహనమునుగాని త్యాగమునుగాని చేసినప్పుడు ఒక్కదినమును జ్ఞాతుల కాశౌచము. అనుపనీతమరణమునందుఁ గాలాంతరాశౌచము పిత్రాదిజ్ఞాతుల కంటునటు తెలియుము. అనుపనీతునికి దహనాది సంస్కారములను దేశాచారము ననుసరించి జరుపవలయును.

కన్యామరణాశౌచమ్.

శ్లో॥ అనూఢాయా మృతౌ పిత్రో ర్భ్రాతౄణాంచ దినత్రయం
దిన మాదంతజననా దితిధర్మవిదో విదుః ।
జ్ఞాతీనాం స్నానమాచౌలా దావాగ్దానా ద్దినంభవేత్ ।
వాగ్దానేతు త్రిరాత్రంస్యా త్పితృభర్తృకులద్వయోః ।
అనూఢాచే ద్ద్విజః పశ్యే ద్దశాహం తన్మృతౌ భవేత్ ।

తా॥ పెండ్లి గానిశిశువు మరణించినప్పుడు మాతాపితృభ్రాతలకు మూఁడుదినము లాశౌచము. దంతములు రాకముందైనయెడ స్నానమాత్రమని కొందఱు వచించిరి. దంతములువచ్చిన తరువాత చౌలకర్మ కాకముందు మరణించినయెడ జ్ఞాతులకు స్నానముతో సరి. చౌలకర్మ జరిగినది మొదలుకొనిగాని మూఁడవసంవత్సరము మొదలుకొనిగాని వాగ్దానములోపల మరణించకేని జ్ఞాతుల కొక్కదినంబును, వాగ్దానము మొదలుకొని వివాహములోపల మరణించెనేని తండ్రితరపువారికిని వెనిమిటి తరపువారికిని మూఁడుదినములును ఆశౌచము పెండ్లికాకముందు రజస్వలయై మరణించినయెడల సంబంధులకును పదిదినము లాశౌచము.

ఉపనీతమృతాశౌచమ్.

శ్లో॥ ఉపనీతమృతే పూర్ణం సర్వేషాం మృతకం భవేత్ ।
సమోదకానాం త్రిదినం సగోత్రాణాంతు మజ్జనమ్ ।
ఉపనీతశబ్దో వివాహితస్త్రీణా మప్యుపలక్షకః ।
స్త్రీణా ముపనయనస్థానే వివాహః పరికీర్తితః ॥

తా॥ ఉపనీతుడు మరణించినయెడఁ దాయాదులకు సపిండులకు సంపూర్ణాశౌచము; సమానోదకులకు మూఁడుదినములు మాత్రము - సగోత్రులకు స్నానముతో సరి - అనుపనీతుడు మరణించినప్పుడును, వివాహము కానిస్త్రీ మరణించినప్పుడును, వివాహముకానివారు మరణించినప్పుడును, సమానోదకులకు స్నానముతో సరి - స్త్రీలకుపనయనములేదు - దానికిఁ బ్రత్యామ్నాయముగ వివాహము నియమింపఁబడెను.

ప్రసూతిమరణాశౌచమ్.

వా॥ వివాహోర్ధ్వం పితృగృహే ప్రసూతిమరణే మాతాపితృభ్రాతౄణా మనూఢభగినీనాంచ త్రిరాత్రం । జ్ఞాతీనామేకరాత్రిం భ్రాతృపత్నీనాం స్నానమాత్రం । దాయాదానాంతు మాతాపిత్రోస్త్రిరాత్రం భ్రాతృభగినీనామేకరాత్రిం జ్ఞాతీనాం కిమపి నాస్తి ॥

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రులయింట మరణించినపుడు తల్లి, తండ్రి, అన్నదమ్ములు, పెండ్లికాని చెల్లెండ్రు, వీరలకు మూఁడుదినములును, దాయాదులకొకదినమును, మాతకును అన్నదమ్ముల భార్యలకు స్నానముతో పరిశుద్ధి. ఇతరులలోఁ దలిదండ్రులకు మూఁడుదినము... అన్నదమ్ములకు, చెల్లెండ్రకు ఒకదినము. దాయాదుల కేమియు లేదు.

వా॥ యది మాతాపితృభ్రాతరో విభక్తా। భిన్నగృహవాసినస్త్రీ పితృగృహే మరణే। పిత్రో రేవ త్రిరాత్రం। భ్రాతృగృహే చే ద్భ్రాతురేవ త్రిరాత్రం। జ్ఞాతిగృహే చే త్తేషా మేకరాత్రం। అన్యత్ర మరణే మాతాపితృభ్రాతౄణాం పక్షిణీ। జ్ఞాతీనాం కిమపి నాస్తి

తా॥ పితాపుత్రులు విభక్తులై వేర్వేఱుగృహములం దుండినపుడు ఎవరింట మరణించునో వారికి మూఁడుదినములు సూతకము. తక్కినవారికి ఒకదినము. జ్ఞాతులయింట మరణించినపుడు పితాపుత్రులకొక్కదినమును జ్ఞాతులకు మూఁడుదినములును. అన్యగ్రామమున జరిగినయెడల మాతాపితృభ్రాతలకు ౧½ దినము. జ్ఞాతులకేమియు లేదు.

మాతాపితృమృతాశౌచమ్

వా॥ స్వగృహే పరగృహేవా మాతాపిత్రోర్మరణే పుత్ర్యా స్త్రిరాత్రమ్.

తా॥ తలిదండ్రులు ఎక్కడమరణించినను కూఁతురికి మూఁడు దినములు సూతకము.

సహోదరమృతాశౌచమ్

వా॥ భగినీగృహే భ్రాతృమరణే భగిన్యా స్త్రిరాత్రం పరగృహే పక్షిణీ గ్రామాంతరే ఏకరాత్రం.

తా॥ సోదరమరణము చెల్లెలింటజరిగినపుడు చెల్లెలికి మూఁడుదినములు-

ఇతరగృహంబున జరిగినయెడ చెల్లెలికి ౧½ దినము దేశాంతరమందైనయెడ ఒక్క దినము మాత్రము.

మాతామహ్యాదిమృతాశౌచమ్

వా॥ మాతామహ మాతామహీ మాతృష్వసృమాతుల మాతులానీ దౌహిత్రిభాగినేయానాం సన్నిధానమునే త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ.

తా॥ అమ్మతండ్రి- అమ్మమ్మ- పినతల్లి- పెదతల్లి- మేనమామ- అతనిపెండ్లాము- కూతురికొడుకు- మేనల్లుడు, వీరుమరణించినప్పుడు మూడుదినములు. దేశాంతరమునందుండి వినినయెడల ౧½ దినముమాత్రము.

శ్వశ్రూశ్వశురమృతాశౌచమ్

వా॥ శ్వశ్రూశ్వశురయోస్సన్నిధానే జీవద్భార్యస్య జామాతుస్త్రిరాత్రం అసన్నిధానే పక్షిణీ మృతభార్యస్య జామాతుస్సన్నిధానేప్యేకరాత్రం భార్యాసంతతౌ స్థితాయాంతు త్రిరాత్రం

తా॥ భార్యయుండునపుడు అత్తమామలు మరణించినయెడ మూడు దినములు- దేశాంతరంబున వినినయెడల ౧½దినము. అత్తమామలు సమీపమునందు మరణించినపుడు అపత్నీకునకు అనగా భార్యలేనివాడు ఒక్కరాత్రిమాత్రము. భార్యయున్నను లేకున్నను సంతానమున్నయెడల మూడుదినములు మాత్రము.

స్యాలాదిమరణాశౌచమ్

వా॥ భగినీపతేస్తు స్వగృహేపరగృహే వా స్యాలమరణే ఏకరాత్రం। స్యాలపుత్రమరణే ప్యేకరాత్రం॥

తా॥ భార్యయొక్క అన్నదమ్ముల మరణమునందును వారిపుత్రుల మరణమునందును, ఒక్కదినము మాత్రము. గ్రామాంతరంబున జరిగినయెడ స్నానమాత్రము.

అనుపనీతభ్రాత్రాది మరణమునందు.

వా॥ అనుపనీత భ్రాతృమరణే సన్నిధానేపి భగిన్యాః స్నానమాత్రం। భ్రాతృపుత్రమరణే ప్యేవమేవ।

తా॥ ఒకరుగాని తమ్ముఁడు చెల్లెలుఁడు కియు ఏకగ్రామంబున మరణించిన పక్షమున త్రిరాత్రిస్నానములో సరి.

భగినీమృతాశౌచమ్.

వా॥ భ్రాతృగృహే భగినీమరణే భ్రాతుస్త్రిరాత్రం । పరగృహేప
క్షిణీ । గ్రామాంతరే ఏకరాత్రం॥

తా॥ చెల్లెలి మరణము అన్నదమ్ముల యింట జరిగినయెడ వారికిమూఁడుదినములును ఇతరునియింటజరిగిన ౧॥ దినమును, ఇతరదేశంబున జరిగిన నొక్కదినంబును ఆశౌచము.

దత్తపుత్రమృతాశౌచమ్

వా॥ దత్తపుత్రమరణే పూర్వాపర పిత్రోస్తత్పుత్రాణాంచ త్రిరాత్రం।
అసన్నిధానే త్వేకరాత్రం। పితృద్వయజ్ఞాతీనాం సన్నిధానే చైక
రాత్రం । అసన్నిధానే స్నానమాత్రం । అనుపనీతదత్త పుత్ర
మరణేతు సన్నిధానేపి స్నానమాత్రం । దత్తస్యపుత్రజననే మర
ణేవా ఉపనయనాత్పరమపి జనకవర్గస్య స్నానమాత్రం ।
దత్తస్య జనకపితృ మరణే త్రిరాత్రం । ప్రతిగృహీతృపితృమరణే
దశరాత్రం తన్మరణే ప్రతిగృహీతురపి దశరాత్రం । యదిదత్త
స్వీకారానంతరం జాతఔరసపుత్రస్స్యాత్తదా దత్తస్య
త్రిరాత్రమేవ॥

తా॥ అనుపనీత దత్తపుత్ర మరణమునందు జనకతండ్రికి పెంపుడుతండ్రికి వానిపుత్రులకును మూఁడు దినములాశౌచము. దేశాంతరమునందైన యెడలనొకదినము ఉభయజ్ఞాతులకు సమీపమునం దొక్కరాత్రి, దూరపుజ్ఞాతులకు స్నానముతోసరి దత్తపుత్రునకు ఉపనయనముగాక సమీపమున మరణమునొందినను జ్ఞాతులకు స్నానముతోసరి. దత్తునకు పుత్రుడుపుట్టినను ఉపనీతుడై మరణించినను జనకపితృసంబంధిజ్ఞాతులకు స్నానముతోసరి. జనకపితృ మరణమునందు దత్తపుత్రునకు మూఁడుదిన

ములు మాత్రకము, కుమారుడగు దత్తునకుగాని ప్రతిగ్రహీతగాని మరణించినప్పుడు పరస్పరము పదిదినములాశౌచము. దత్తత జరిగినపిదప కొడుకు పుట్టినను కలిసి కర్మలు చేయుచుండునప్పుడు పితృవర్గమునందు దత్తునకు మూడుదినములు మాత్రము.

ఆత్మబంధ్వాది మృతాశౌచమ్

వా॥ ఆత్మబంధూనాం మాతృబంధూనాం పితృబంధూనాంచ మరణే సన్నిధానేపక్షిణీ। అసన్నిధానేత్వేకరాత్రం॥

తా॥ ఆత్మబంధువులు- పితృబంధువులు- మాతృబంధువులు- వీరిలో దగ్గర మరణించినప్పుడు ౧½ దినము. దేశాంతరమునందు జరిగినయెడల ఒకదినము మాత్రము.

సాపత్నియమాతృవర్గమృతాశౌచమ్

వా॥ సాపత్నియ మాతృవర్గ మాతులాదేర్మరణే సన్నిధానే ఏకరాత్రం। అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సవతితల్లి సహోదరులు మొదలగువారు మరణించినప్పుడు సమీపమునందొకదినము, దేశాంతరమునందైనయెడల స్నానముతోసరి.

దత్తప్రతిగ్రహీతృ వర్గమాతులాది మృతాశౌచమ్

వా॥ దత్తస్య ప్రతిగ్రహీతృ వర్గస్య మాతులాదేర్మరణే దత్తస్య సన్నిధానే ఏకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం. దత్తజనక వర్గస్య మాతులాదేర్మరణేసన్నిధానే ఏకరాత్రం॥

తా॥ పెంపుడుతల్లియొక్క అన్నదమ్ములు మొదలగువారు మరణించినప్పుడు దత్తపుత్రునకు సమీపమునందొకదినము, అన్యగ్రామమునందు స్నానముతోసరి. దత్తునకు జనకతల్లి యన్నదమ్ములు మరణించినప్పుడు ఒక్కదినము మాత్రము, ఇతర గ్రామమునందు స్నానముతోసరి.

సాపత్నపుత్ర్యాదిమృతాశౌచమ్.

వా॥ సపత్నీపుత్రీమరణే సాపత్న్యమాతు రేకరాత్రం। మాతృసపత్నీ మరణే సపత్నీ పుత్ర్యా అప్యేకరాత్రం అసన్నిధానే స్నానమాత్రం॥

తా॥ సపత్నీమాతలు మరణించినప్పుడు సవతితల్లికి ఒకదినము, సవతితల్లిపోయి నప్పుడు సపత్నీమాతృసుతులకు ఒకదినము, మూడుదినములైనయెడల స్నానముతోసరి.

అసపిండ మృతాశౌచమ్.

వా॥ దౌహిత్రభాగినే యవ్యతిరిక్తానా మసపిండానా ముపనయనా త్పూర్వంమరణే సన్నిధానేపి స్నానమాత్రం। దౌహిత్రభాగినే యయోస్తు ప్రాగుపనయ నాన్మరణేపక్షిణీ। తదూర్ధ్వం త్రిరాత్రం చౌలాత్పూర్వంతు స్నానమాత్రం॥

తా॥ దౌహిత్రులు మేనల్లుడు వీరలు దక్క తక్కిన యనుపనీతులుగా అసపిండులు సమీపమున మరణించిన స్నానముతోసరి. దౌహిత్రుడు, మేనల్లుడు, వీరు అనుపనీతులై మరణించినప్పుడు ౧½ దినము, ఉపనీతులైనయెడల త్రిరాత్రము, చౌలము గాక మరణించినప్పుడు స్నానముతోసరి.

వా॥ మాతృష్వస్రాదీనా మసపిండ స్త్రీణాం వివాహాత్పూర్వం మరణే సన్నిధానేపి స్నానమాత్రం॥

తా॥ అసపిండులగు పినతల్లి మొదలగు స్త్రీలు అవివాహితలై సన్నిధి మరణించినను స్నానముతోసరి.

జామాతృమృతాశౌచమ్.

వా॥ జామాతృమరణే సన్నిధానే పక్షిణీ। అసన్నిధానే త్వేకరాత్రం తస్యైవ స్వగృహే మరణే త్రిరాత్రం॥

తా॥ అల్లునిమరణము సమీపమున జరిగిన ౧½ దినము, దూరమున జరిగిన యొక దినము. తనయింట మరణించినయెడల మామకు మూడుదినములు సూతకము.

వా॥ యోనిసంబంధేషు యేపురుషా స్తత్పత్నీనాం మరణే సన్నిధానేపి స్నానమాత్రం। మాతులాద్యాస్తు విశేషవిధానాత్ త్రిరాత్రం। యోనిసంబంధేషు యాస్త్రియ స్తద్భర్తృ మరణేపి స్నానమాత్రం॥

తా॥ యోనిసంబంధములగు పురుషులయొక్క భార్యలును, అక్కచెల్లెండ్రయొక్క భర్తలును మరణించినప్పుడు స్నానముతో పరిశోధను. మేనమామభార్య మరణించినప్పుడు మూడుదినములుండవలెను.

గురుశిష్య మృతాశౌచమ్.

వా॥ జప్యమంత్రోపదేష్టుర్మృతే సన్నిధానే పక్షిణీ రాత్రిం। అసన్నిధా
నే సద్యోతి॥ తచ్ఛిష్యమృతౌ తస్యాపి తథైవ॥

తా॥ మంత్రోపదేశము చేసినగురువు సమీపమున మరణించినప్పుడు శిష్యునకొక్క రాత్రిసూతకము. దూరము సంస్థానయందలు విన్నదిమొదలు శిరస్స్నానమాత్రము. శిష్యుడు మరణించినప్పుడు గురువునకు నాట్రికాలమ యగును.

వా॥ పరిణీతానాం స్త్రీణాం మాతృపితృభ్రాతృపితృవ్యమాతులాది పితృ
వర్గ బంధుమరణే స్నానమాత్రమితిధర్మ ప్రవృత్త్యనుసారిణ
ఆంధ్రాదయః। ఇతరేతుపక్షిణ్యాదిక మాచరంతి। ద్రావిడా
స్తు సర్వసాధారణ్యేన పరిణీతాస్త్రీణాం యత్రపిత్రాది యోగినః
పక్షిణ్యాదిక మాచరంతి॥

తా॥ పెండ్లి అయినస్త్రీలకు మాతృపితృభ్రాతృపితృవ్యమాతులాది పితృవర్గ బంధువుల మరణమందు స్నానమాత్రము నాచరింపవలయునని ధర్మప్రవృత్తియందు చెప్పబడినది. కొందరుపక్షిణ్యాద్యాశౌచము నవలంబించుచున్నారు. ద్రావిడులలో విశేషముగా వివాహితస్త్రీలకు, వారి పిత్రాదియోగులకును ఒకరికొకరు పక్షిణ్యాద్యాశౌచమును పట్టుచున్నారు.

అతిక్రాంతాశౌచనిరూపణమ్.

శ్లో॥ తత్రదాశౌచమాఖ్యాత మతిక్రాంత మనేకధా।

తా॥ జ్ఞాతుల మరణకాలమును అతిక్రమించి వినబడినట్టి మృతి. విధములగును,

వా॥ స్త్రీణాం మరణాద్దశాహమధ్యే శ్రుతంచేద్దశాహశేషేణశుద్ధిః॥ దశాహాదూర్ధ్వంతు మాసత్రయమధ్యే త్రిరాత్రం। తతష్షణ్మాసమధ్యే పక్షిణీ। తతస్సంవత్సరపర్యంత మేకరాత్రం సంవత్సరాదూర్ధ్వంతు స్నానమాత్రం। నవమాసాదూర్ధ్వం స్నానమాత్రమిత్యేకే॥

తా॥ మరణించిన దినము మొదలుకొని పదిదినములలోపల జ్ఞాతిమరణ వృత్తాంతము వినినయెడల శేషించినదినములవరకు ఆశౌచము పట్టవలెను. పదిదినములు దాటినది మొదలు మూడుమాసములలోపల వినినయెడల మూడుదినములును అటుపైని ఆరుమాసములలోపల వినినయెడల ౧½ దినము, అటుపిమ్మట సంవత్సరము ముగియులోపల వినినయెడల ౧ రాత్రియు మాత్రము, సంవత్సరము అయినపిదప స్నానముతోసరి, మరణించిన తొమ్మిదిమాసములకుపైన వినినయెడల స్నానమాత్రమని కొందరు చెప్పుదురు.

౩. త్రిరాత్రాశౌచమ్.

వా॥ త్రిరాత్రాశౌచినాం మరణం త్రిరాత్రమధ్యే శ్రుతంచేచ్ఛేషేణశుద్ధిః। త్రిరాత్రేఽతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ త్రిరాత్ర ఆశౌచముగలవారు మూడుదినములలోపల వినినయెడల శేషించిన దినములవరకు ఆశౌచము పట్టవలెను. మూడుదినములు అయినపిమ్మట వినినయెడల స్నానముతోసరి.

పక్షిణ్యాశౌచమ్.

వా॥ పక్షిణ్యాశౌచినాంతు మరణం పక్షిణీమధ్యే శ్రుతంచేత్తచ్ఛేషేణశుద్ధిః॥ పక్షిణీకాలేఽతిక్రాంతే స్నానమాత్రం। యావజ్జీవం పక్షిణీత్యేకే॥

తా॥ పక్షిణ్యాశౌచముగలవారు పక్షిణిమధ్యమున వినినయెడల మిగిలినదినములందు ఆశౌచము పట్టవలెను. అటుపిమ్మట వినినయెడల స్నానముతోసరి. ఎప్పుడు వినినను ౧½ దినము పట్టవలెనని కొందరు అందురు,

ఏకరాత్రాశౌచమ్.

మూ॥ ఏకరాత్రాశౌచినామేషాం రాత్ర్యతిక్రాంతే స్నానమాత్రం॥

తా॥ ఏకరాత్రాశౌచము గలవారు, ఒకరాత్రి అయిన తరువాత వినినయెడల స్నానము మాత్రము చేయవలయును.

మాతాపితృమృతాశౌచమ్.

వా॥ మాతాపితృ విషయే దత్తకన్యాయా దశాహాభ్యంతరే త్రిరాత్రం। తదూర్ధ్వం పక్షిణీతి ధర్మప్రవృత్త్యనుసారేణ త్రిరాత్రే తిక్రాంతే స్నానమిత్యన్యే।

తా॥ వివాహితస్త్రీ తల్లిదండ్రుల మరణవార్తను ౧౦ దినములలోపల వినినయెడల మూడు దినములు ఆశౌచము పట్టవలెను, ఆపిమ్మట వినినయెడల పక్షిణి అని ధర్మప్రవృత్తియందు చెప్పబడెను, మరణించిన పిమ్మట మూడు దినములకు పైన వినినయెడల స్నానము మాత్రమని కొందరు.

పుత్రికాదిజన్యాశౌచమ్.

వా॥ పుత్రికాదిగర్భ ... యే త్రియోగినాం దశాహాభ్యంతరే పక్షిణీ। తదూర్ధ్వ మేకరాత్రమితి ధర్మప్రవృత్తిః॥ యావజ్జీవం పక్షిణీత్యపరః పక్షః॥ పక్షిణీకాలేతీతే స్నానమితి తృతీయః॥

తా॥ కూతురు చెల్లెలు అక్కచెల్లెండ్లు మొదలగు త్రియోగులకు పదిదినములలోపల పక్షిణ్యాశౌచము. ఆపిమ్మట వినినయెడల ఒక్కరాత్రి అని ధర్మప్రవృత్తియందు చెప్పబడెను. ఎప్పుడు వినినను పక్షిణి అని కొందరు చెప్పిరి. పక్షిణ్యాశౌచము పట్టదగిన కాలము మీరినయెడల స్నానమాత్రము అని మరికొందరు చెప్పిరి.

త్రియోగికుల స్వరూపమ్.

శ్లో॥ మాతృష్వసృసుతా పుత్రీ పితృష్వసృసుతస్త్రియా। స్వసా పితృవ్యపుత్రీ చ స్వసృపుత్రీ పితృష్వసా। భ్రాతృపుత్రీ చ దౌహిత్రీ

పౌత్రీత్యేతి హారీతః। త్రిరాత్రం సాపత్న్యే త్రైశేషక్యా
శౌచినామితి॥

తా॥ పెద్దతల్లియొక్క, పుత్రీపుత్రులును, పినతల్లియొక్క పుత్రీపుత్రులును, ఒకరికొకరు ప్రతియోగిను అగుదురు. మేనత్తయొక్క పుత్రీపుత్రులును, మేనమామయొక్క పుత్రీపుత్రులును ఒకరికొకరు ప్రతియోగులు, చెల్లెలి- అక్క, అన్న, అక్కలు, చెల్లెలు తమ్ముడు ప్రతియోగులు, కూతుఁడు [illegible] పినతండ్రిపుత్రీ పుత్రులు ప్రతియోగులు, మేనకోడలకు పినతల్లి మేనమామ పిల్లలు ప్రతియోగులు మేనత్తకు, మేనల్లుడు మేనకోడలు వీరు ప్రతియోగులు భార్యపుత్రికకు మేనత్త పినతండ్రి పెదతండ్రులు ప్రతియోగులు, భార్యకు దానికి తల్లిదండ్రి, తల్లిదండ్రి ప్రతియోగులు, మనుమరాలికి తండ్రితల్లి తాతయు ప్రతియోగులగుదురు. వీరలు మరణించినపుడు పూర్వరము ౧½ దినము ఆశౌచముకలదు.

పుత్రమృతాశౌచమ్.

వా॥ పుత్రవిషయే పితుర్దశాహాదూర్ధ్వం సంవత్సరపర్యంతం త్రి
రాత్రం తదూర్ధ్వంతు స్నానమాత్రం ఏకరాత్రమితి కేచిద్వదం
తి అకృతక్రియోపుత్రే సంవత్సరాదూర్ధ్వ మప్యేకరాత్రమస్తి॥

తా॥ పుత్రుడు మరణించినపుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల వినిన యెడల తండ్రికి మూఁడుదినములాశౌచము, అటుపిమ్మట వినిన యెడల స్నానమాత్రమని కొందరును, ఒకరాత్రియని మరికొందరును వచించిరి. పుత్రునికి పరలోకక్రియలు జరగనియెడల సంవత్సరానంతరము కూడ తండ్రికి మూఁడుదినములు సూతకము.

సాపత్న్యమాతృమరణే

వా॥ సాపత్న్యమాతృమరణే సంవత్సర పర్యంతం త్రిరాత్రం సంవత్స
రాదూర్ధ్వం యావజ్జీవం పక్షిణీ। తస్యాః కృతక్రియత్వే అనపత్య
త్వేచ సంవత్సరా దర్వాగ్[illegible]రాత్రం, తదూర్ధ్వం త్రిరాత్రం
ఇదరీవ సాపత్న్య మాతురాశౌచం త్రింశద్యోజన దేశవ్యవధానే
[illegible]॥

తా॥ సవతితల్లి మృతినొందినప్పుడు ౧౦ దినములకుపైన సంవత్సరములోపల ప్రత్యేకము మూడుదినములాశౌచము, సంవత్సరమునకు పైన ఎప్పుడువినినను సద్యశ్శౌచము, సవతితల్లికి సంతానములేక సవతికొడుకు కర్మ చేయునప్పుడు, సంవత్సరములోపల వినినను ౧౦దినములు. మాతృకు సంవత్సరమునకు పిమ్మట వినినయెడల మూడుదినములు. ఈసవతితల్లి అశౌచము మృతినొందిన మాసములోపల వినినను కర్మలను విడువకూడదు.

మాతాపిత్రోర్మరణే.

వా॥ మాతాపిత్రోర్మరణే తయోర్నిర్హృతయోశ్చేద్యావత్సరాంతరే రాత్రి । స్త్రీపుత్రకయోశ్చేతుమింశతి వష ణ్మాస్యంతం దశరాత్రం । తదూర్ధ్వంతు త్రిరాత్రం । దశాహమధ్యే శ్రుత్వాచేత్తచ్ఛేషేణ శుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు పోయినప్పుడు వారికి పుత్రులు దూరదేశమందుండు కాలములో చెప్పుకొనినను ౧౦దినములాశౌచము పట్టవలెను, పితృక్రియలు జరిగినయెడల సంవత్సరములోపల చెప్పుకొనినను, ౧౦దినములు మూడునాళ్లు. అటుపిమ్మట వినినయెడల మూడుదినములు, మరణించిన దినములలోపల వినినయెడల మిగిలిన దినములయందు మాత్రమే శౌచము.

అనేకాశౌచసన్నిపాతాశౌచమ్.

వా॥ సమయోస్సజాతీయయోశ్చాశౌచయోః పూర్వాపర్యేణసన్నిపాతే పూర్వాశౌచకాలేనైవశుద్ధిః॥ విషమకాల యోస్సజాతీయ యోరాశౌచయోస్సన్నిపాతే పూర్వంవాపరంవాయ దధికకాలం తేనైవశుద్ధిః అల్పమపి పూర్వాశౌచ ముత్తరాశౌచార్ధాధికకాలం చేదత్తేనైవశుద్ధిః॥

తా॥ సమానకాలము గలిగియు, ఒక్కజాతిగలిగియు నగు అశౌచములు రెండు కాలములవచ్చినయెడల మొదటిదానివలనే శుద్ధి పొందవలెను. రెండవది అక్కరలేదు. ఒక్కజాతిగల మాతృకములైనను తక్కువకాలము గలిగియుండిన, ఎక్కువ

కాలముగల సూతకముమాత్ర మవలంబింపవలయు. మొదటవచ్చిన సూతకము కొంచెము కాలముగలదైనను, రెండవసూతకము యొక్క సగము కాలమునకు గొంచె ముక్కువకాలము గలిగియుండినను, మొదటవచ్చిన యాశౌచమునే పట్టవలయు.

ఏకకాలేజాతమృతాశౌచమ్.

వా॥ విజాతీయయోర్ద్వయోస్సమే సమానాధికేన వా శావేన శుద్ధిః సూతిరధి కకాలా చేత్సూత్యాశౌచేనశుద్ధిః

తా॥ జాతి, మృతసూతకము లొక్కసారి వచ్చినపుడు, మృతసూతకము సమానాధిక్యములు గలదైనను మృతసూతకము నే యవలంబించవలయు. జాతాశౌచ మధికకాలము గల్గియుండిన దానినే పట్టవలయు.

పూర్ణాశౌచాంతేపున రాశౌచమ్.

వా॥ పూర్ణాశౌచస్యదశమదినేపునః పూర్ణాశౌచాంతరే ప్రాప్తే పూర్వ స్మాత్పూర్ణాశౌచా దూర్ధ్వముత్తరాశౌచా దినద్వయంకుర్యా త్ దశమదినస్య పశ్చిమయామే సూర్యోదయా ప్రాగస్య స్మిన్ పూర్ణాశౌచే ప్రాప్తే పూర్వస్మాదూర్ధ్వం దినత్రయము త్తరాశౌచం కుర్యాత్ । మాతాపిత్రోర్మరణాశౌచస్య అశౌ చాంతరేణయోగే పూర్వేణ ఏకాంతరేణవా మాతాపిత్రోరా శౌచేనశుద్ధిః॥

తా॥ పూర్ణాశౌచము యొక్క పదవదినమునందు వేరొక పూర్ణాశౌచము కలిగినయెడల, మొదటిది పూర్తి అయినదానికి రెండవదానికి రెండుదినములు సూతకము పట్టవలయు. పదవదినాంత్యయామమునందు సూర్యోదయమునకు పూర్వమందొకటి కలిగినయెడల పిమ్మట రెండవదానికి మూడుదినములు పట్టవలయు, తల్లిదండ్రుల మరణాశౌచమధ్యమునందైనను, లేక వారిమరణమునకు ముందైనను, వేరొకసూతకము గలిగిన యెడల మాతాపితృశౌచమును మాత్రమే పట్టవలయు.

వా॥ దాహాత్పూర్వయద్దహన నిమిత్త మాశౌచం తస్యాశౌచాంతరేణ యోగే దహనాశౌచేనశుద్ధిః॥

తా॥ దహనము చేసినవానికి గలిగియుండు దహనమూలక మధ్యమున నిర్లో
కమూలకము గలిగినయెడల మొదటిదానిచేతనే శుద్ధి గలుగుచున్నది.

మాతాపిత్రాణాం పుత్రజననాశౌచమ్.

వా॥ మాతాపిత్రోః పుత్రజన్మనిమిత్తాశౌచస్య ఆశౌచాంతరేణ యోగే పుత్రజననాశౌచేన శుద్ధిః । పుత్రీజననస్యాప్యేవమేవ । పితుః ప్రేతసంస్కర్తృత్వే తు పూర్వేణ వాపరేణ వా ప్రేతాశౌచేనైవ పుత్రజననాశౌచస్య నివృత్తిః । అసంస్కర్తృత్వే తు మృతాశౌచమపి జననాశౌచేన శుధ్యతీతి కేచిత్తు సంస్కర్తురపి పుత్రజననాశౌచమేవ ప్రబలమిత్యాహుః ।

తా॥ తల్లిదండ్రులకు పుత్రజననసంబంధమగు పురుడు గలిగియుండగా పురుడు కటాశౌచ మొకటి వచ్చినయెడల మొదటిదానిని మాత్రమే అవలంబింపవలయు; కూతురి జననమునందును నైపరికారమే; తండ్రికి ప్రేతసంస్కారము చేయునపుడుగాని అంతకు ముందుగాని పుత్రజననాశౌచము గలిగినపుడు మృతమూలకమును మాత్రమే అవలంబింపవలయు, ప్రేతకృత్యముల నొనర్చక ఆశౌచమును మాత్రము పట్టియుండునప్పుడు పుత్రుడు గలిగినయెడ మొదటి దానిని విడిచి జాతాశౌచమును పట్టవలయు; ప్రేత సంస్కారముల నొనర్చు వానికిని పుత్రజననాశౌచము ప్రబలమని కొందరు వచించెదరు.

పితృమరణానంతరే మాతృమరణమ్.

వా॥ పితృమరణాశౌచమధ్యే మాతృమరణే పితుర్దశాహాదూర్ధ్వం మాతుః పక్షిణీం కుర్యాత్ । పితుస్సన్న్యాసేదుర్మరణే వా న పక్షిణీ, కింతు మాతృమరణాదారభ్య పూర్ణమేవాశౌచం కుర్యాత్ ।

తా॥ తండ్రి మరణించిన మూలకము గలిగియుండునపుడు తల్లిమరణము గలిగినయెడల మొదటిమూలకము తీరిన వెనుక రెండవదానికి ౧½ దినము మూలకము పట్టవలయు; తండ్రి సన్న్యాసియై మరణించినను దుర్మరణము నొందినను, మూలకము ట్టక మాతృమరణదినము మొదలు సంపూర్ణమూలకము పట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే పితృమరణేపితుః పూర్ణమేవాశౌచం కుర్యాత్ । అనుగమనేతు దినాంతరమరణేపి మాతుః పక్షిణీ భవతి । ఏతత్తత్రితం త్రైస్త్రై వశుద్ధిః । అనుగమనం వినాద్వైవాన్మాతృమరణే పక్షిణీ భవతి । సాచదశమ దినాత్ప్రాగేవపితుర్దాహ మదినేమాతృ మరణేతు దినద్వయాధికం భవతి । అత్ర పక్షిణీమధ్యే దినద్వయమధ్యేచ పితురేకాదశేహన్యేవస్వతంత్రేణోద్దిష్టంకుర్యాత్ । కర్తుస్తాత్కాలికీ శుద్ధిరస్తి॥

తా॥ తల్లిమరణాశౌచము కలిగియుండినప్పుడు తండ్రిమరణము జరిగినయెడ మొదటిదానిని వదలి రెండవదానిని సంపూర్ణముగ నవలంబించి తండ్రికి క్రియలొనర్చిన పిదప తల్లికి ౧½ దినము మారికముపట్టి క్రియలొనర్పవలయును; తల్లి సహగమన మొనర్చి తండ్రితోకూడ మృతినొందినను ఇంకొకదినమున మృతినొందినను, ఈ ౧½ దినముకూడ అక్కరలేదు. త్రిరాత్రములలో శుద్ధికలుగును. పితృమరణమునందు సహగమనము చేయక తొమ్మిది దినముల లోపుల దైవయోగమువలన తల్లిమృతినొందినయెడ తండ్రికిక్రియలొనర్చిన పిదప తల్లికి ౧½ దినము మారికముపట్టి క్రియలొనర్పవలయును. తండ్రిదహనదినమునందు తల్లిమరణించినయెడ, రెండుదినములు పట్టవలయును. మాతృ విషయమైచెప్పిన రెండువిధులయందును తాత్కాలిక శుద్ధిగలదు గనుక తండ్రికి ఏకాదశాహమునందే ఏకోద్దిష్టమును స్వతంత్రముగనే చేయవచ్చును.

వా॥ పితృ మరణా శౌచమధ్యే దేశాంతరగత మాతృమరణ శ్రవణే మాతరికృత క్రియాయాముభయోస్త్రిరాత్రేణశుద్ధిః । అకృతక్రియాయాంతు పితృదశాహాదూర్ధ్వంమాతుః పక్షిణీంకుర్యాత్ ।

తా॥ తండ్రి మరణాశౌచము కలిగి యుండగాపుడు, పరదేశమునందు తల్లిమరణము జరిగినట్లు తెలిసి యాతల్లికి ప్రేతక్రియలు జరిగియుండిన, రెంటికిని త్రిరాత్రములలోన శుద్ధికలుగును. తల్లికి క్రియలుకాకుండినయెడల తండ్రియొక్క పదిదినములు తీరినపిదప తల్లికి ౧½ దినము మారికముపట్టవలయును.

వా॥ మాతృ మరణాశౌచమధ్యే దేశాంతరగతి పితృమరణ శ్రవణే శ్రవణప్రభృతి దశాహం పిత్రాశౌచంభవతి॥

తా॥ తల్లి మరణకాలమున గర్భిణియై యుండినప్పుడు పరదేశమున తండ్రిమరణ మును జరిగినట్లు వినినయెడల పదిదినములలోని మిగిలినదినములు తల్లికి మూడుదినము పట్ట వలయును.

వా॥ దేశాంతరగత మాత్రాదౌ పిత్రోర్మరణే యుగపచ్ఛ్రుతే తం త్రేణశుద్ధిః॥

తా॥ తల్లిదండ్రులు పరదేశమున నేకకాలంబున మరణించిరని వినినయెడల రెంటికిని తంత్రమువలన శుద్ధికలుగును.

వా॥ అతిక్రాంత వర్తమానయోస్సన్నిపాతే వర్తమానే నాతిక్రాంతస్యశుద్ధిః। అతిక్రాంతస్య కాలాధిక్యే త్వతిక్రాంతేనైవ వర్తమానస్యశుద్ధిః। ఏవం దాహక స్యాతిక్రాంతా శౌచేనైవవర్తమానస్య శుద్ధిః। మాతృపితృవిషయేతు నాయంవిధిః। కింతుపూర్వోక్తమేవపూర్ణమ్॥

తా॥ అతిక్రాంత వర్తమానాశౌచము ఏకకాలంబున గలిగినయెడ వానిలో నధిక కాలముగలదాని నవలంబింపవలయు. దాహకునకు అతిక్రాంతము సంభవించిన యెడల వర్తమాన సూతకముపనిలేదు. తల్లిదండ్రుల విషయమైయట్లుగాక పూర్వోక్తప్రకార మాచరింపవలయు.

దేశాంతర లక్షణమ్.

శ్లో॥ దేశాంతరం వదంత్యేకే షష్టియోజన మాయతం
చత్వారింశ ద్వదంత్యన్యే త్రింశదన్యే తథైవచ॥

తా॥ దేశాంతరమనగా, అరువదియామడ దూరభాగము గలదని కొందరును, నలువదియని కొందరును, ముప్పదియని కొందరును వచించిరిగావున దేనినైన గ్రహింప వచ్చును. (కొంచెము దూరము గలిగి మహానదులు పర్వతములు నడుమ నున్న దేశాంతర మనిపించుకొనదు.

ఆత్మ బంధువుల వివరము.

శ్లో॥ ఆత్మపితృష్వసుః పుత్రా ఆత్మమాతృష్వసుస్సుతాః।
ఆత్మ మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా ఆత్మబాంధవాః॥

తా॥ మేనత్త పుత్రులు, పినతల్లి పెదతల్లుల పుత్రులు, మేనమామ కొడుకులు వీరు ఆత్మ బంధువులు.

పితృబంధువులు.

శ్లో॥ పితుఃపితృష్వసుః పుత్రాః పితుర్మాతృష్వసుస్సుతాః ।
పితుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా పితృబాంధవాః॥

తా॥ తండ్రియొక్క మేనత్త పుత్రులు, తండ్రిపినతల్లి పెదతల్లుల పుత్రులు తండ్రి మేనమామ కొడుకులు వీరు పితృబంధువులు.

మాతృబంధువులు.

శ్లో॥ మాతుఃపితృష్వసుఃపుత్రామాతుర్మాతృష్వ సుస్సుతాః ।
మాతుర్మాతుల పుత్రాశ్చ విజ్ఞేయా మాతృబాంధవాః ॥

తా॥ తల్లిమేనత్త పుత్రులు తల్లిపినతల్లి పెదతల్లుల పుత్రులు తల్లి మేనమామ కొడుకులు వీరు మాతృబంధువులు.

ఆశౌచాంతర కృత్యమ్.

వా॥ ఆశౌచాంతే సంగవేస్నాత్వా బ్రాహ్మణోహస్తాభ్యా ముదకం స్పృష్ట్వాశుధ్యతి । క్షత్రియోవాహన మాయుధంవా స్పృష్ట్వాశుధ్యతి । వైశ్యః ప్రతోదంరశ్మీం వాశూద్రోయష్టిమితి ॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక సంగవమందు స్నానముచేసి యుదకమును స్పృశించుటచే బ్రాహ్మణుడును, వాహనమును గాని ఆయుధమును గాని తాకుటచే క్షత్రియుడును, కోలను గాని త్రాడును గాని తాకుటచే వైశ్యుడును, కఱ్ఱను తాకుటచే శూద్రుడును పరిశుద్ధులగుదురు.

శ్లో॥ ఆశౌచాంతేతుసంప్రాప్తే గోమయాది విలేపనైః ।
గృహశుద్ధిం విధాతవ్యా పుణ్యాహంచైవ వాచయేత్॥

తా॥ సూతక దినములు గడచిన వెనుక గోమయాదులచే గృహమును శుద్ధి చేసి స్నానాదులచే పరిశుద్ధులై పుణ్యాహవాచనమును జరిగింపవలయును.

పునర్దహన నిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ అమంత్రకపూర్వం దగ్ధానా మంగవైకల్యశేషిణాం ।
అతథావమృతానాంచ పునర్దాహో విధీయతే॥

తా॥ అయుక్తముగ దహనసంస్కారకర్మము జరగఁబడినవానికిని దహన సంస్కారమునుఁ గొన్ని యవయవములు దహనము కాకుండునట్టివానికిని తిరుగ దహన సంస్కారము చేయవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ మంత్రైవ త్సంస్కృతిస్స్యాదపి వ్యాసమాత్రోదకస్య తు ।
అర్వాగ్దశదినా దూర్ధ్వా పునర్దాహో విధీయతే॥

తా॥ మంత్రపూర్వకముగ దహనసంస్కారము జరగఁబడినను ఉదకదానాది కృత్యములు జరగకుండ నేని దశాహములోఁ గాని దశాహానంతరమందుఁ గాని పునర్దహనసంస్కారక్రియ జరిగింపవలె నని భావము.

స్మృత్యంతరే—

శ్లో॥ దేశాంతరమృతానాంతు రాజభి ర్వా విషాదిభిః ।
తేషా మంగం పలాశాద్యైః కృత్వా దేహం పున ర్దహేత్॥

తా॥ దేశాంతరమందు మరణము నొందినవానియొక్కయు, రాజదండనచే మృతినొందినవానియొక్కయు విషాదులచే మరణము నొందినవానియొక్కయు శరీరమును పలాశాదులచే నిర్మించి పునర్దహన సంస్కారమును చేయవలెను.

పునర్దహనక్రియాయాం
జ్ఞాతీనా మాశౌచనిర్ణయః

స్మృత్యంతరే—

శ్లో॥ దశాహాంతః పునర్దాహే శేషా చ్ఛుద్ధి ర్గౌచినాం ।
తదూర్ధ్వదహనే పూర్వ మాశౌచ స్యాత్త్రిహే త్ర్యహం ॥
ఆశ్వలాయనః — పాత్రిహీనాంతు నైవ స్యా త్కృత్తు
స్యాద్దాహిణోపిచ॥

తా॥ దశాహములోఁ గాఁ బునర్దహనము జరగఁబడెనేని దశాహశేషముచేఁ బుత్త్రులకును జ్ఞాతులకును శుద్ధియనియు దశాహానంతరమందుఁ బూర్వ మాశౌచ మాచరింపని జ్ఞాతులకు మూడుదినములు యొక్కయు పూర్వ మాశౌచ మాచరించిన జ్ఞాతులకు ఆశౌచము లేదనియు

అహితాగ్న్యనాహితాగ్ని మృతాశౌచమ్.

అంగిరాః—

శ్లో॥ అనగ్నిమత ఉత్క్రాన్తే సాగ్నేస్సంస్కారకర్మణః।
శుద్ధిస్సంచయనాద్దాహే స్మృతాహస్తు యథావిధి॥

తా॥ అనాహితాగ్ని మరణమునుండి మరణదినము మొదలుకొనియు, అహితాగ్ని మరణమునుండి దహనదినము మొదలుకొనియుఁ బుత్త్రులకును జ్ఞాతులకును పదిదినము లాశౌచము. అహితాగ్ని మరణమునుండి దహనదినము మొదలుకొని శుద్ధిసంచయన దినములు గణన చేయవలయు ననియు, మృతతిథియందే ప్రత్యాబ్దికము జరిగింపవలయు ననియు, భావము.

జ్ఞాత్యాశౌచమధ్యే పతిభార్యా పుత్త్రాణాం మరణే.

శ్లో॥ జ్ఞాత్యాశౌచస్య మధ్యేతు స్వభార్యా మ్రియతే యది।
మరణాదిదశాహం స్యాన్న స పూర్వేణ విశుధ్యతి॥

తా॥ జ్ఞాత్యాశౌచమునందు తనయొక్క తనభార్య పోయినయెడఁ దన్మరణము మొదలుకొని ౧౦ దినము లాశౌచము. పూర్వాశౌచముతో శుద్ధి కలుగదు.

౧చ—శ్లో॥ పత్యుర్మృతౌ తు భార్యాయా ఏవమేవ విధేయకం।
పుత్త్రస్య మరణేచాఽపి హ్యేవం పూర్వ వదీరితమ్॥

తా॥ పతిమరణమునకు భార్యకూడ నిట్లె యాచరింపవలయును. పుత్త్రమరణమునకుఁ గూడఁ బూర్వమువలెనె యాశౌచము. ఈమూఁడువిషయములలోఁ బూర్వగృహీతాశౌచముతోఁ బరిశుద్ధి కలుగదు.

గ్రామాశౌచమ్.

యావద్గ్రామస్య మధ్యేతు శవ స్తిష్ఠత్యసంస్కృతః।
తావద్గ్రామస్య చాశౌచం తదా హోమజపాదికమ్।
నిత్యం నైమిత్తికం వా స్వాధ్యాయనాది వివర్జయేత్॥

[illegible]

[illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ధర్మయాజ్ఞాదులను [illegible].

శ్లో॥ ఆరబ్ధే వైశ్వదేవాద్యం యథావిధి సమాపయేత్ ।

అనగా ప్రారంభించిన వైశ్వదేవాదులను మాత్రము యథావిధిగా చేసి ముగించవలయును.

సూతకే ఉద్యాపనాదినిర్ణయము.

[illegible] ములోనైనను సూతకే ఉద్యాపనాదినిర్ణయములు సంభవించినచో మూడు. ఆ ప్రేతను ఖననము చేసి [illegible] ప్రకారము [illegible] [illegible] దినమున, ఆ ప్రేతను [illegible] శాస్త్రోక్తము [illegible] ములలోగాని, లేక [illegible] దినమాసములలోగాని దినము లెక్కించినప్పుడు ప్రాప్తము జరుపవలయును అట్టివి ఆర్ద్రా-పుష్యమి-ఆశ్లేష-[illegible]-స్వాతి-అనూరాధ-జ్యేష్ఠ-మూల- [illegible] నక్షత్రములు-కృత్తికాదులు గాకుండ, సోమ- బుధ- గురు- శుక్రవారములు [illegible] గలదినములు, మంచి [illegible] చేసి [illegible] ప్రేతను మంత్రపూర్వకము జరుపవలయును.

శ్రాద్ధనిర్ణయము.

[illegible] శ్రాద్ధ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] చేయవలయును. [illegible] [illegible] [illegible] అన్యశాస్త్రము [illegible] [illegible] [illegible] శాస్త్రములు జరుపవలెను. [illegible] [illegible] ప్రత్యాబ్దికము సంభవించినప్పుడు కూడ [illegible] జరుపవలయును [illegible] మధ్యమున పితాబ్దికము సంభవించినచో [illegible] దినమందే జరుపవలెను. ప్రేతకు జరుపవలసిన [illegible] ము అన్యశాస్త్రము చేసి [illegible] [illegible] పితాబ్దికశాస్త్రము చేసి పిమ్మట ప్రేతకొరకు చేయవలసిన [illegible] శ్రాద్ధము చేయవలయును. పితృప్రేత శ్రాద్ధమధ్యమున మాతాబ్దికము వచ్చిన [illegible] శాస్త్రములు చేసి [illegible] [illegible]. [illegible] భార్యలు పితృ మాతృ ప్రేత శ్రాద్ధములు [illegible] [illegible] [illegible] చేసి పిమ్మట మాసికాది శాస్త్రములు [illegible] [illegible] జరుపవలయును. శాస్త్రాద్యయములో [illegible] [illegible] భార్య మృతిపొందినచో [illegible]

[illegible]

[illegible] ప్రతులు [illegible] గ్రంథము [illegible] సవరించబడెను [illegible] సవరణలు చేయబడెను, ప్రతిగా [illegible] కూడ [illegible] యుండెనుగా కృష్ణ ప్రతితో [illegible] సవరణలు చేయబడెను. అప్పుడు [illegible] కృష్ణ ప్రతిగా [illegible] చేయబడెను. [illegible] శాస్త్ర [illegible] గ్రంథ [illegible] గాయున్నది.

ఇతి [illegible]

సమాప్తిః.

విజ్ఞప్తి

ఆర్యా,

దీనియం [illegible] ముద్రణము [illegible] కృష్ణ [illegible] ముగా వందనములు చేయుచున్నాను.

ఇట్లు

[illegible] శాస్త్రి

శ్లో॥ [illegible] ।
లక్ష్మీ [illegible] శాస్త్రి [illegible] సత్పుత్రః ॥
[illegible] ।
[illegible] శాస్త్రం [illegible] నామ ।
[illegible] ।
[illegible] మాదరాత్ ॥

సమాప్తోయం గ్రంథః.

—:o:—


10448